క్లుప్తంగా

బయోలాజికల్ సైన్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రభాకర్‌రెడ్డి



బయ్యారం: తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడిగా మండలంలోని ఇర్సులాపురం గ్రామానికి చెందిన పెసర ప్రభాకర్‌రెడ్డి ఎన్నికయ్యాడు. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఫోరం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మార్పీఎస్ దండోరా రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎల్లయ్య



నెహ్రూసెంటర్: ఎమ్మార్పీఎస్ దండోర రాష్ట్ర ప్రతినిధిగా కొండ్ర ఎల్లయ్య మాదిగా ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ ఆధ్వర్యంలో ఎల్లయ్యను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ.. తన మీద నమ్మకంతో పదవి బాధ్యతను అప్పగించిన మేడి పాపయ్య మాదిగా, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పందుల సంజీవ, రాష్ట్ర నాయకులు గుర్రాల శ్రీనివాస్, కొండ్ర శంకర్, చింత బాబులకు ఎల్లయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు.

జాతీయ పెన్షనర్ డే వేడుకలు



డోర్నకల్: జాతీయ పెన్షనర్ డే వేడుకలను ఆదివారం స్థానిక జైన్ మందిరంలో రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పెన్షనర్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఎస్‌కె రజాలి, ఎల్లేష్, మల్లయ్య, ఎండి ఇబ్రహీం, వెంకటనారాయణ, బెల్లి సర్వయ్య, కేవై బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ ఎన్నిక



కేసముద్రం: మండలంలోని అమీనాపురం గ్రామంలో గల శ్రీభూనీలా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో జరిగిన ఈ ఎన్నికల్లో, ఆలయ కమిటీ అధ్యక్షుడిగా వోలం మురళీ, ప్రధాన కార్యదర్శి బచ్చు పరమేశ్వర్, కోశాధికారి కోయగూరి యాకుబ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు అంబటి మహేందర్‌రెడ్డి, చీకటి వెంకట్రాంనర్సయ్య, సహాయ కార్యదర్శులు అనుమాండ్ల వేణుగోపాల్‌రెడ్డి, శ్రీరాం సంతోష్, సలహాదారులుగా వద్దిరాజు దేవేందర్, ఎస్.వెంకటస్వామి, ఓలం రాజేశ్వర్‌రావు ఎన్నుకున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు



బయ్యారం: ఇల్లెందు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన కోరం కనకయ్యను ఆదివారం హైదరాబాద్‌లో మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సోమేష్, నాగేశ్వరరావు, రాంమూర్తి, వెంకటేశ్వర్లు, వెంకట్‌పతి, రమేష్ తదితరులున్నారు.

షర్మిల జన్మదిన వేడుకలు



మహబూబాబాద్ రూరల్: వైఎస్సార్ టీపీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్.షర్మిల జన్మదిన వేడుకలను మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శనిగపురం గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుగులోత్ రాములునాయక్ కేక్ కట్ చేసి ప్రజల పక్షాన షర్మిలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపాడు. కార్యక్రమంలో దాసరి మల్లయ్య, సురేష్, నవీన్, భావ్‌సింగ్, మధు, వీరన్న, భూక్య మాలీ పాల్గొన్నారు.

వెలవెలబోతున్న గ్రామసభలు

- గ్రామస్తులు లేక తూతూమంత్రంగా ముగింపు



ఎల్లంపేటలో గ్రామసభలో ఉపాధి హామీ వివరాలు వెల్లడిస్తున్న డీఆర్పీ నరేష్



నీలికుర్తి గ్రామసభలో పాల్గొన్న సర్పంచ్ శ్రీనివాసరావు

మరిపెడ రూరల్: సామాజిక తనిఖీల్లో భాగంగా మరిపెడ మండలం ఎల్లంపేట, నీలికుర్తి, దంటకుంటతండ గ్రామాల్లో ఆదివారం జరిగిన గ్రామ సభలు గ్రామస్తులు లేక వెలవెలబోయాయి. దీంతో ప్రశ్నించే వారు లేక ఆయా గ్రామాల్లో సభలు తూతూమంత్రంగా ముగిశాయి. మండలంలోని ఎల్లంపేటలో కూలీలకు అవగాహన కల్పించకపోడంతో 100రోజులు దాటి కూలీ పని చేసిన వారికి డబ్బులు రాలేదని ఆ గ్రామంలో సర్వే చేపట్టిన డీఆర్పీ నరేష్ తెలిపారు. భారీ వర్షాలకు గ్రామంలో పలు మట్టి రోడ్లు కొట్టుకపోయి ప్రదేశాలను గుర్తించలేదని వెల్లడించారు. టీఏ మృతి చెందడంతో మస్టర్లలో పని వివరాలను నమోదు చేయలేదు. గ్రామంలోని రైతులకు మొక్కలు పంపిణీ చేసిన రికార్డులు కలిగి లేవని సభలో వెల్లడించారు. నీలికుర్తి గ్రామసభలో ఉపాధి హామీలో పలు అంశాలు వెలుగులోకి వచ్చాయి. కమీషన్ ఇస్తే చాలు చేతికి మస్టర్ ఇస్తారని, దీంతో ఇష్టం వచ్చినట్లు మస్టర్‌లో పని దినాలు రాసుకోవచ్చనని నీలికుర్తి గ్రామానికి చెందిన ఆకుల శ్రీనివాస్ రాత పూర్వకంగా సర్వే అధికారులకు ఫిర్యాదు చేశాడు. రేక్యతండాలో పలువురి కూలీలు పనులు చేసిన డబ్బులు రాలేదని సభలో వెల్లడైంది. దంటకుంటతండాలో జీసీ సిబ్బంది పేర ఉపాధి హామీ డబ్బులు వారి అకౌంట్‌లో జమ అయినట్లు సభలో తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు తాళ్లపల్లి శ్రీనివాస్, గుడిపూడి శ్రీనివాసరావు, గుగులోతు భరత్‌కుమార్, కార్యదర్శులు, డీఆర్పీలు కే.నరేష్, ఎం. రాజు, సుధాకర్, ఫీల్డ్ అసిస్టెంట్లు సోమ, మైసయ్య, ఉప్పలయ్య, ఎంపీటీసీలు తాళ్లపల్లి రఘురాములు, భాస్కర్, భూక్య వెంకన్న, రాగం రమేష్, అంబరీష, నాగన్న పాల్గొన్నారు.

‘ఆత్మహత్యలతో కుటుంబ సభ్యులకు క్షోభ’



ఆత్మహత్యల నివారణపై ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

గూడూరు: మనిషి జన్మ జీవించడానికే తప్ప, కష్టాలు ఎదురైనప్పుడు ఆత్మహత్యకు పాల్పడడానికి కాదని, జీవితం జీవించడానికేనని ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఆదివారం ఆత్మహత్యల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒంటరి జీవితంలోకి వెళ్లిన వారు తనకు ఎవరూ లేరని ఆత్మహత్యలకు పాల్పతున్నారన్నారు. వారి కుటుంబ సభ్యుల మనోవేదన అర్థం చేసుకునే వారెవరని, వారి మరణంతో కుటుంబ సభ్యులు క్షోభకు గురవుతారని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని తెలిపాడు. ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ పది సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపాడు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి వెంగంటి శుభ, సహజ, ఉపాధ్యాయులు రజిత, సునీత, అనిత, దీపిక పాల్గొన్నారు.

కమిటీలోకి తీసుకోవాలి

నెహ్రూసెంటర్: హైకోర్టు ఆదేశాల మేరకు తనను జిల్లా అక్రిడిటేషన్ కమిటీలోకి తీసుకోవాలని జర్నలిస్టు మట్టూరి నాగేశ్వర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో విలేకరుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోర్టు ఆర్డర్‌ను అనుసరించి కమిటీలోకి తీసుకోవాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

డోర్నకల్: స్థానిక ఎస్సీబీసీ కాలనీలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో రాజుతండాకు చెందిన వస్రాం, సత్యాతండాకు చెందిన రమణకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు 108 వాహనంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

ఉద్యోగం ఇవ్వాలి

గార్ల: పేపర్ లీకేజీలతో పరీక్షలు వాయిదా పడుతుండడంతో ఇక ఉద్యోగం రాదనే మనస్థాపంతో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న భూక్యా వినయ్ కుటుంబాన్ని బీఎస్పీ ఇల్లెందు నియోజకవర్గ అధ్యక్షుడు అజ్మీర వెంకన్న ఆదివారం పరామర్శించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి, రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు సీహెచ్ శ్రీనివాస్, వినోద్, నరేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా పారాయణం

గార్ల: ధనుర్మాసోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం కాగా స్థానిక లక్ష్మినారాయణస్వామి దేవాలయంలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ 41 పర్యాయాలు హనుమాన్ చాలీసా భజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ పూజలో కూర్చోగా శ్రీరామనామ భజన మండలి బృందం సభ్యులు జక్కుల పాండురంగారావు, శ్రీలక్ష్మి, బీరవెళ్లి రంగారావు, రాంబాయి, తదితరులు చాలీసాను పఠించారు. చాలీసా అనంతరం అర్చకులు కేఎస్ఎన్ చార్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అయ్యప్ప భక్తులపై నిర్లక్ష్య వైఖరి



మాట్లాడుతున్న శంతన్ రామరాజు

మహబూబాబాద్ రూరల్: అయ్యప్పస్వాములపై కేరళ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. మానుకోట జిల్లా కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి దర్శనం అనంతరం ఆదివారం అయ్యప్ప స్వాములతో కలిసి శంతన్ రామరాజు మాట్లాడుతూ.. ప్రతిఏటా కొన్ని లక్షలమంది అయ్యప్పస్వామి భక్తులు తెలంగాణ నుంచి శబరిమలకు వెళ్తున్నారన్నారు. అయితే ప్రతిఏటా పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా కేరళ ప్రభుత్వం భక్తులకు మౌలిక సదుపాయాలు అందించడంలో పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. ఎంతో భక్తి శ్రద్ధలతో ఇరుముడి ఎత్తుకొని శబరిమల వెళ్లే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ భక్తులు నరకాన్ని చవిచూస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశాడు. ఈవిషయంలో కేంద్రప్రభుత్వం కల్పించుకొని కేరళ సర్కారుకు సరైన మార్గనిర్దేశం చెయ్యాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం కూడా అక్కడి ప్రభుత్వంతో మాట్లాడి శాశ్వత భవన సముదాయాన్ని ఏర్పాటుచేసి భక్తులకు దిశానిర్దేశం చెయ్యాలని కోరారు. కార్యక్రమంలో అయ్యప్పస్వామి భక్తులు రాము, పవన్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని మహోదయ విద్యాలయంలో 1996–97 బ్యాచ్ పదో తరగతి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుంటూ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వెంకన్న, ఉపాధ్యాయులు షాహిద్ అలీ, ముత్తిలింగం, ఇస్మాయిల్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ అమలు ప్రకటనపై హర్షం

బయ్యారం: ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసన సభ్యులు అసెంబ్లీలో ప్రకటించటంపై టీఎస్‌సీపీఎస్‌ఈయూ మండల అధ్యక్షుడు రవీందర్ హర్షం వ్యక్తం చేశాడు. ఆదివారం బయ్యారంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాత పెన్షన్ విధానంను అమలు చేయటం ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయులకు మేలు జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు దస్తగిరి, రవి తదితరులు పాల్గొన్నారు.

చదువులమ్మ ఒడికి చేర్చేలా..

- బడిబయట పిల్లల సర్వే చేపడుతున్న సీఆర్పీలు



శంకర్‌తండాలో సర్వే చేస్తున్న సీఆర్పీ రమాదేవి

పెద్దవంగర: బాలల భవితకు చదువు బాసటగా నిలిచేలా ప్రతి ఏటా విద్యాశాఖ పలు కార్యక్రమాలు చేపడుతుంది. బడీడు పిల్లలు పాఠశాలలకు వెళ్లకుండా పనులకు వెళ్తున్న పిల్లలను, చాలా రోజులుగా బడికి హాజరుకాని పిల్లలతో పాటు బుద్ధిమాంద్యంతో ఇబ్బంది పడుతున్న ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించి సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రతి ఏడాది బడి బయట పిల్లల సర్వే చేపడుతుంది. అందులో భాగంగా 2024–25 విద్యా సంవత్సరం కోసం నిర్వహించే సర్వే గత సోమవారం నుంచి వచ్చే నెల 10 వరకు కొనసాగనుంది.

నెల రోజులపాటు సర్వే..

మండలంలోని చిట్యాల, పెద్దవంగర క్లస్టర్ పరిధిలోని 20 గ్రామ పంచాయతీల్లోని పాఠశాల స్థాయిలో 6 నుంచి 14 ఏళ్ల పిల్లలను, కళాశాల స్థాయిలో 15 నుంచి 19 ఏళ్ల పిల్లలను వేర్వేరుగా గుర్తిస్తున్నారు. ప్రతి ఇంట్లో, పని ప్రదేశాల్లో బడిమానేసిన పిల్లల వివరాలను సేకరించి విద్యార్థి అభ్యాస సామర్థ్యం, వయసును పరిగణనలోకి తీసుకొని నిర్దేశిత తరగతుల్లో చేర్పించడం, దూర విద్యలో ప్రవేశాలు కల్పించడం వంటివి సీఆర్పీలు (క్లస్టర్ రిసోర్స్ పర్సన్) చేస్తున్నారు. బుద్ధిమాంద్యం పిల్లల వివరాలను ఈఐఆర్పీలు (ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్) సేకరిస్తున్నారు. సర్వేలో గుర్తించిన వివరాలను ప్రబంధ్ పోర్టల్‌లో, దివ్యాంగ పిల్లల వివరాలను సీడబ్ల్యూఎస్ఎన్ పోర్టల్ నమోదు చేస్తున్నారు.

ఆటో యూనియన్ మండల అధ్యక్షుడిగా కృష్ణ



గూడూరు: మండల కేంద్రానికి చెందిన తంగెళ్లపల్లి కృష్ణ ఆటో యూనియన్ మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. మండల కేంద్రంలో ఆదివారం యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బానోతు హరి, ప్రధాన కార్యదర్శిగా దుర్గాల సోమశేఖర్, ఉపాధ్యక్షులుగా అజీజ్, రౌఫ్, కోశాధిరిగా నవీన్, సహాయ కార్యదర్శిగా సాంబయ్య, సభ్యులుగా సోమ నర్సయ్య, పొన్నం నర్సయ్య, సాంబయ్య ఎన్నికయ్యారు.

జిల్లాస్థాయి క్రాస్ కంట్రీ పోటీలు



రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

మహబూబాబాద్ అర్బన్: మానుకోట జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ పోటీలను ఆదివారం నిర్వహించారు. సీనియర్ అండర్–20 విభాగంలో, అండర్–18, అండర్–16 విభాగంలో బలబాలికలు సుమారు 100 మంది పాల్గొన్నారు. అన్ని విభాగంలో సుమారు 30 మంది ఎంపికయ్యారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు వీరన్న, శోభన్‌బాబు, పార్వతి, దాక్షి, మధు, పీఈటీలు రాణి. జ్యోతి, స్వప్న పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలి



పరామర్శిస్తున్న హరిప్రియ

గార్ల: కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడిన బీఆర్ఎస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు మాలోత్ రమేష్‌ను ఆదివారం మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రమేష్‌పై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులపై చర్య తీసుకోవాలని పోలీసులకు సూచించారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, తాతా గణేష్, ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, అమర్‌చంద్, గాజుల గణేష్, పడ్తియా నాయక్, చంటి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమాజాన్ని నిర్మిద్దాం..



మాట్లాడుతున్న దేవిరెడ్డి

మహబూబాబాద్ అర్బన్: ఉదయం నడక ఆరోగ్యానికి మంచిదని, ప్రతి ఒక్కరూ వాకింగ్ చేయాలని అప్పుడే ఆరోగ్యవంతం ఉంటారని ప్రముఖ వైద్యులు సీహెచ్. దేవిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఆదివారం ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు సీహెచ్.దేవిరెడ్డి హాజరై మాట్లాడుతూ.. ఆరోగ్యవంతమైన సమాజం కోసం వాకర్స్ సభ్యులు పాటుపడాలని, హెల్త్ క్యాంప్ నిర్వహణకు తన వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు పాలబిందల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఆకుల సాంబయ్య, కోశాధికారి తండా సందానందం, గౌరవ అధ్యక్షుడు భువనగిరి రవీందర్ గుప్తా, సభ్యులు సుధాకర్‌రెడ్డి, గోవర్ధన్, కృష్ణమూర్తి, దాసరి ప్రసాద్, శ్రీనివాస్, ఉపేంద్రం, మైపాల్‌రెడ్డి, వీరారెడ్డి, వేణు పాల్గొన్నారు.

రోజు కూలి రూ.600 చెల్లించాలి



మాట్లాడుతున్న అల్వాల వీరయ్య

నెహ్రూసెంటర్: ఉపాధిహామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ కూలీల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య అన్నారు. జిల్లా కేంద్రంలో సంఘం ముఖ్యనాయకుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా వీరయ్య మాట్లాడుతూ.. వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఉపాధి హామీ పనులను ఏడాదికి 200 రోజులు పనులను కల్పించాలని, ప్రతిరోజు రూ.600 కూలి చెల్లించాలని తెలిపారు. వ్యవసాయ కూలీలకు పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మండ రాజన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర మహేష్, బాణాల రాజన్న, ఎండి.యాకుబ్, చేపూరి గణేష్ పాల్గొన్నారు.

యాసంగి నాట్లకు ముమ్మర ఏర్పాట్లు



నాట్ల కోసం సిద్ధంగా ఉన్న నారు మడులు

దంతాలపల్లి: మండలకేంద్రంతోపాటు మండల పరిధిలో గల గ్రామాలలో రైతులు యాసంగి నాట్లకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. బోరు బావిలతోపాటు చెరువుల కింద కూడా ఓకేసారి ఏర్పాట్లలో నిమగ్నం అయ్యారు. ఇప్పటికే కొంత మంది రైతులు వరి నాట్ల కోసం ట్రాక్టర్ల సహాయంతో తమ పొలాలను కరిగట్టు చేయగా, మరికొంత మంది రైతులు నారు మడులు సిద్ధం చేస్తున్నారు. సన్నరకం వరి ధాన్యానికి ఈసారి అధిక ధర పలకడంతో రైతులు యాసంగి సన్నరకం వరిధాన్యం పెట్టేందుకు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికే మండలంలో 9500 ఎకరాలు యాసింగి వరినాట్లు వేస్తున్నట్లు, అందులో ఎక్కువ శాతం సన్న ధాన్యం సాగు చేస్తున్నట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. రైతులు సన్నరకం విత్తనాలు కొనుగోలు చేశారని, దానికి తగ్గట్లు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారని వ్యవసాయ అధికారులు పేర్కొన్నారు.

ఎన్నికల్లో గెలుపోటములు సహజం



రెడ్యానాయక్‌ను కలిసిన నాయకులు

చిన్నగూడూరు: డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను మండలంలోని ఉగ్గంపల్లిలో ఆయన నివాసంలో మరిపెడ మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో గెలుపోటములు సహజమే అని కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దన్నారు. పదవులు ఉన్నా లేకున్నా మీకు అండగా ఉంటానని రెడ్యానాయక్ తెలిపాడు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జర్పుల కాలునాయక్, హరి, బానోత్ పాప, కార్యకర్తలు వీరన్న, జర్పుల హరి, రమేష్, బాలు, రామకోటి, మాలు పాల్గొన్నారు.

ధనుర్మాస వ్రత మహోత్సవ పూజలు



శ్రీరామ ఆలయంలో మంగళహారతులతో వచ్చిన మహిళలు



ప్రసంగిస్తున్న దేవనాథ జీయర్ స్వామి

మహబూబాబాద్ రూరల్: ధనుర్మాస వ్రత మహోత్సవ పూజలు జిల్లా కేంద్రంలోని దేవాలయాల్లో ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఇందులో భాగంగా శ్రీసీతారామచంద్ర స్వామివారి దేవాలయంలో ప్రధాన అర్చకులు ఎంవీ.కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో గోదాదేవి (ఆండాళ్) అమ్మవారికి, శ్రీరంగనాథ స్వామివారికి అభిషేకాలు, పూజలు నిర్వహించగా మహిళలు మంగళహారతులతో అమ్మవారు, స్వామివారికి స్వాగతం పలికారు. శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామివారి దేవాలయంలో ప్రధాన అర్చకులు ముడుంబై లక్ష్మీనారాయణచార్యులు ఆధ్వర్యంలో స్వామివారు, అమ్మవారలకు అభిషేకాలు, అలంకరణ పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా శ్రీశ్రీశ్రీ దేవనాథ జీయర్ స్వామివారు విచ్చేసి ధనుర్మాస వ్రత విశిష్టత, భవత్ సంకల్పుడైన శ్రీమన్నారాయణుడి గురించి అనుగ్రహ భాషణం చేశారు. కార్యక్రమంలో ఓం నారాయణ లోయ, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, మొగిలి మధుకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, బెంగళూరుకు చెందిన తిరుప్పావై ప్రవచకులు శ్రీమాన్ కోయిల్ కన్నాడై వెంకట రామానుజచార్యులు పాల్గొన్నారు.

నేడు మహాఅన్నదానం

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శనిగపురం గ్రామంలోగల శ్రీకోదండ రామాలయంలో సుబ్రహ్మణ్యస్వామి షష్టి సందర్భంగా సోమవారం మహాఅన్నదాన మహోత్సవం నిర్వహిస్తున్నామని శ్రీరామ ఆలయం, శ్రీమానసాదేవి, దేవాలయ కమిటీ చైర్మన్ రాంశెట్టి వీరేందర్, కోశాధికారి చిట్టిమల్ల శ్రీను ఆదివారం తెలిపారు. భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందగలరని వారు కోరారు.